# నా సూట్‌కేసు

ప్లాట్‌ఫారం మీదికి బండి అప్పుడే వచ్చి నిల్చింది. స్టేషనంతా ఒకటే కోలాహలంగా వుంది. ఎక్కేవాండ్లు, దిగేవాండ్లను దిగనీయకుండ, ఒకరిని ఒకరు తోసుకొని ఎక్కుతున్నారు. సామాన్లుండే వారు వాటిని కిటికీలలోనుంచే లోపలికి నెట్టుతున్నారు. మధ్యలో 'చుట్ట, బీడీ, కిళ్ళి, సిగరెట్' అనీ, 'కాఫీ, టీ సార్' అనీ అమ్మేవాండ్లుఅరుస్తూ ఈ ప్రక్కనుంచి ఆ ప్రక్కకు పరుగెత్తుతున్నారు.

నేనూ అప్పుడే సూట్ కేస్ చేతిలో పట్టుకొని, చిన్న సెకండుక్లాసు కంపార్టుమెంటు ఒకటి ఖాళీగావుంటే, దాంట్లోకి ఎక్కి, సూట్ కేసును పై బెర్తులో పెట్టి కూర్చున్నాను. సుశీల కూడా నావెనకే ఎక్కి, కిటికీ వోర ఖాళీగా వుంటే, కూర్చుంది.—తొందర్లో తొందర తల్లో పూలు ముడుచుకొంటూ.

తరవాత నా ప్రక్క తిరిగి, చిన్న నవ్వు నవ్వి, "ఏమండీ సూట్ కేస్ అదీ భద్రంగా పెట్టుకున్నారా?" అని అడిగింది.

"ఎదురుగుండా నే వుంది, కనిపించలే?"

'మీ పర్సు!'

"వకీలు కివ్వాల్సింది, మూడు వందలు, సూట్ కేస్‌లో దస్తావేజుల్లో పెట్టాను. మిగతా వంద నాదగ్గిరే వుంది." అని అన్నాను ఇట్లాంటి సమయాలలో ఆడవాళ్లకు ఉండే అతి జాగ్రత్తను మెచ్చుకుంటూ.

"ఎక్కడ పెట్టుకుంటే ఏం, మీ మతిమరుపులో దాన్ని కాస్తా పారేసుకోకుండా వుండాలి గాని-జాగ్రత్త సుమండీ, మన సర్వస్వం ఇప్పుడు దాంట్లో నేవుంది"

"అబ్బా నాకు తెలీదూ, నువ్వు వేరె చెప్పాలా?"

"వకీలు గార్ని రేపే కలుస్తారా?"

"ఏం, వాయిదా ఇంకా మూడురోజులుందిగదా? ఆఁ. అది అవగానే ఇంకో రెండు రోజులుండి సోమవారంరాత్రో, మంగళవారం తెల్లవారో వచ్చేస్తా."

"అంటే దగ్గరదగర వారంరోజులే?" అని ఆశ్చర్యంతోనూ, బెంగతోనూ అడిగింది సుశీల.

"ఏం, ఏం?"

"నేనంతవరకూ ఒక్కతెనూ ఉండలేనమ్మా, అదీ ఆయింట్లో."

"అంత భయమైతే, మీ అన్నయ్య వున్నాడుగా, ఊళ్ళో. అక్కడికెళ్ళు."

"అట్లాగనా అంటారుగాని, పోనీ నేనే పనిఅయిపోగానే వెంటనే తిరిగి వచ్చేస్తాలే అని చెప్పరుగదా!" అని దెప్పి పొడిచింది.

గంట కొట్టారు. గార్డు విజిల్ కూడ వినబడింది. కాని ఇంకా బండి బయల్దేరలేదు. "సరే, టైం అయింది, దిగుసుశీ" అని నేను అనేంతలో, ఎక్కడినుంచి వచ్చిందోఏమో ఒక వన్నెల విసనకర్ర. హ్యాండ్ బాగ్ చేతితో పట్టుకొని, తొందర తొందరగా వచ్చి ఎక్కింది. వెనకనే రైల్వే పోర్టరు ఒకడు బెడ్డుతోసహా గబగబా లోపలికెక్కి, నాకెదురుగా ఉన్న బెరుపైన పెట్టి నిల్చున్నాడు.ఆమె హ్యాండ్ బాగ్ లోనుంచి పర్సు

## "చంద్ర"

తీసి, వాడికి చిల్లర ఇచ్చింది. వాడు దిగపోయాడు.

సుశీలకూడ వాడివెనకనే క్రిందకు దిగి, నాకెదురుగాకూర్చున్న ఆమెను గమనిస్తూ, "భద్రంగా వెళ్ళిరండి, వేగిరం—సూట్ కేస్ జాగ్రత్తసుమండీ, మన ఆస్తంతా ఆ దస్తావేజుల్లోనేవుంది" అంది. నేను ఇంకా ఎన్నిసార్లు 'జాగ్రత్త సుమండీ, జాగ్రత్త సుమండీ,' అని చెప్తుందో అని సుశీలనే చూస్తున్నాను.

ఇంతలో బండి బయల్దేరింది. సుశీల కిటికీ పట్టుకొనే ఇంకా నడచి వస్తూంది, "నేను చెప్పింది జ్ఞాపకం ఉంచుకొంటారా?" అని అడుగుతూ.

"ఆఁ, సరేలే. ఇంక వుండు. ఎంత దూరం అట్లా వస్తావ్? భయంగా వుంటే మీ అన్నయ్య ఇంటికి వెళ్ళు. నేనుగూడ త్వరగా వచ్చేస్తాలే," అని అన్నాను.

సుశీల కిటికీ వదిలేసి, చెయ్యాడిస్తూ అక్కడే నిల్చుంది. నేనుగూడ కిటికీలో నుంచి తలబయటికి పెట్టి, కంటికి మరుగయ్యే దాకా చెయ్యి ఆడిస్తూనే వున్నాను.

* * *

బండి ప్లాట్‌ఫారం దాటగానే, టిక్కెట్టు తీసి పర్సులో పెట్టి, పర్సు భద్రంగా కోటు జేబులో దాచాను. సిగరెట్టు అంటిం
సీటు ఒకసారి కర్చీఫుతో తుడిపి, తీరి
కూలబడ్డాను-దావా సంగతులు నెమరు వే
కొంటూ—

ఎదురుగా కూర్చున్న అమ్మాయి డాబుగ
హ్యాండ్ బాగ్ లో నుంచి ఓ ఇంగ్లీషు నవ
తీసి చదవడాని కుపక్రమించింది. ఆ
పూసుకొన్న సెంటు వాసనకూ, కిటికీల
నుంచి వస్తున్న చల్లటిగాలికి, కొంచెం సే
ట్లోనే మంచినిద్ర వచ్చింది. లేచి సూట్
కేస్‌ను ఒకమూలగా తోసి, పై బెర్తుమీ
ఎక్కి పడుకొన్నా. ఎప్పుడు నిద్రపట్టిందో
గాని, గాఢంగా నిద్రపోయుండాలి.

తెల్లవారుతూండగా మహబూబ్ నగర
రాగానే, మొహం కడుక్కొని, వేడివేడి
టీ త్రాగి, హైద్రాబాదు చేరుకొనే సరి
ఎనిమిది గంటలయింది. బండి స్టేషనులో
నిలవడంతోటే, ఆ అమ్మాయే ముందర దిగి
పోయింది-పెట్టె, బెడ్డింగు తీసుకొని.

నేను, తాపీగా, సూట్ కేస్ తీసుకొని, గేటులో టిక్కెట్టిచ్చేసి, హైకోరు దగ్గరగా వున్న హోటల్లో రూం తీసుకొన్నాను. బాయ్ వచ్చి రూం చూపించగానే, సూట్ కేస బెడ్‌మీద పెట్టి, స్నానం చేసి వద్దామని పెట్టె తీయబోయాను.

అంతే నిల్చున్న వాడినల్లా అట్లాగే కొయ్యబారి పోయాను!

సూట్ కేస్ మారిపోయింది!!

దావా ఏం కావాలి? దావా కాగితాలో
కూడా ఉన్న మూడువందలు ఏం కావాలి?

పాపం, సుశీల చెప్పిన జాగ్రత్త, జాగ్రత్త అంతా...

స్టేషనులో చెప్పినవి ఒక్కొక్కటే
జ్ఞాపకానికి వచ్చాయి. దాంతో ఈ సంఘ
టన తలుచుకొంటూంటే, నవ్వు కూడా
వచ్చింది. ఇప్పుడిక్కడుండి ఏం చేసేదో!
పెట్టె తెరవడానికి వస్తుందేమోనని పర్సులో
నుంచి తాళం తీసిచూశాను. సరిగా అట్లాంటి
పెట్టే గాబోలు, వెంటనే వచ్చేసింది. తెరిచి
చూచాను. నాకు నవ్వాగింది కాదు.

నవ్వుతూనే, పెట్లో అన్నింటికి మీ
వుండే దాన్ని తీశాను. మంచి ఎగ్
కలరులో, జిగిణాలు కుట్టిన జార్జెట్టు చీర
నాచేతిలో గాలికి రెపరెప కొట్టుకుంటూంది
నాకేదో ఖుషీగా వుంది, దస్తావేజు

# నా సూటుకేసు

డబ్బూ అన్నీ పోయివాయే అని కూడ లేకుండ—ఆ చీరను ఇటు అటూ త్రిప్పి చూచి ప్రక్కమీద పారేశాను. ఇంకోటి తీసే సరికి, తెల్లగా ఇస్త్రీ చేసిన బాడీ వచ్చింది. ఎందుకో దాన్ని ఓసారి వేసుకు చూడాలనిపించింది. ఏమిటో అసహ్యం వేసింది, వెంటనే దాన్నికూడా ఆ ప్రక్కమీదే పారేశాను. ఆ పెట్టె నిండా ఇవే. సిల్కు చీరలూ, పావడాలు, బాడీలు, అద్దం, దువ్వెన్నా, రుమాళ్లు, తువాళ్ళు క్లీనుగా అమర్చబడివున్నాయి. ఆ పెట్టె, రైలులో నాకెదురుగ కూర్చున్న ఆ అమ్మాయిదే అయివుండాలి.

తీసినవన్నీ అట్లాగే బెడ్డుమీద పారేసి, స్నానం చేసొద్దామని ఆమె తువ్వాళ్ళు రెండు తీసుకున్నా ఆమెవి ఎందుకు వాడాలని, మళ్ళీ వాటిని అక్కడనే పారేసి, పర్సు తీసుకొని బజారుకెళ్ళాను. రెండుతువ్వాళ్లు, మూడు పంచలు, మూడు రెడీమేడు షరులు కొనుక్కొని, సుశీలకు టెలిగ్రామిచ్చి, గది కొచ్చిపడ్డా.

కొన్న వాటిని అలాగే కుర్చీమీద పడేసి, తువ్వాళ్ళుతీసుకు బయల్దేరేసరికి, ఈ సారి సబ్బు తీసుకురాలేదని జ్ఞాపకం వచ్చింది. ఇంక బయటికి వెళ్ళలేక ఆ అమ్మాయి సబ్బు తీసుకెళ్లాను. ఆ సబ్బుతో వొళ్ళంతా ఘుమఘుమ లాడింది. నీళ్ళు పోసుకొని, ఆ అమ్మాయి తలనూనె రాసుకుని తలదువ్వుకొని, క్రిందకువెళ్ళి భోంచేసివచ్చాను—ఆమె కూడ పెట్టె తీసేసరికి, పంచలు చొక్కాలుచూసి ఏం చేస్తుందో అని ఆలోచిస్తూ.

మంచంమీద ఉండే చీరలూ అవీ, పోనీ, మళ్ళీ పెట్టిలో సర్దేద్దామని ప్రయత్నించి చూశాను. రాలేదు. వాండ పెట్టెలు సర్దడం మనవల్ల కాదురా భాయీ, అని వాటిని దండెంమీద పడేసి, కనురెప్పలమీద నిద్ర ఉయ్యాల లూగుతుంటే, మంచంమీద ఒళ్లు వాల్చాను. అప్పటికిగాని నేనేస్థితిలో ఉన్నాను, నాకు తట్టలేదు. ఈ కేసుసంగతి ఏమయ్యేటట్లు? ఇప్పుడా అమ్మాయి ఎక్కడ వుంది? పోనీ కనుక్కుంటామంటే, వెధవది ఆ పెట్టెలో అడ్రసైనా లేదు. ఆమె దేం పోయిందీ, పంచలూ అవీ ఎవర్ సిల్వరు వాడి కేసేసి, దస్తావేజులు నీళ్ళపొయ్యి మండలేదంటే వాడుతుంది. వీళ్ళకేం చీరలకూ, సెంట్లకు కరువా? పొయ్యేది నాదికదూ? పోయిందంటే ఏమిటి గతి?—అని ఆలోచిస్తూంటే ఎప్పుడు నిద్ర పట్టిందో గాని గాఢంగా నిద్ర పోయినాను—లేచేసరికి టెం మూడు. మొహం కడుక్కొని, కాఫీత్రాగి, అట్లా బయల్దేరి చార్ మినార్, అవీ చూచుకొని, తిరిగి వచ్చేటప్పుడు బ్రిడ్జిమీద చల్లటిగాలికి నడిచివచ్చి, ప్యారడైజ్ లో సినిమా చూచుకొని, హోటల్ కు వచ్చి చేరేసరికి రాత్రి పది గంటలయింది. గుమాస్తా నడిగితే, నాకోసరం ఎవ్వరూ రాలేదన్నాడు. సరేనని, ఒకేసారి భోంచేసి మీదికివెళ్ళి పడుకొన్నాను. రాత్రంతా ఏవో కలలు — మంచి కలలూ, పీడకలలూ, ఒకటేమిటి, అన్నిరకాలూనూ —

* * *

తెల్లవారింది. కాఫీకోసం క్రిందకు వెళ్ళినపుడు హోటల్ మేనేజరును అడిగాను, ఏమైనా మనియార్డరు వచ్చిందా అని. "లేదు సార్" అని అన్నాడు: నేను టెలిగ్రాం మనియార్డరు ఇవ్వమని చెప్పానే? ఎందుకు పంపించలేదు చెప్మా, ఇంకా? ఎప్పుడు అశ్రద్ధ చెయదే? ఇంట్లో వుండే డబ్బు పంపడమే కదా? లేకపోతే, పోనీ, ఎక్కడైనా చేబదులు తీసుకోడానికి ఆలస్యం అయిందనుకోవచ్చు, అని ఆలోచిస్తూ, ఆ రోడ్డుంబడి అట్లా నడుస్తూ పోయాను — నాకు చిన్నప్పటినుంచీ కాఫీ తాగగానే ఓసారి షికారు కెళ్ళి రావడం అలవాటు లెండి. వీధంతా అప్పుడే కిటకిటలాడ్తూంది. ముష్టివాండ్లు పాగాకు నోళ్ళలో అప్పుడే అందర్నీ తరుముతున్నారు. సైకిళ్ళు, కార్లు చెడుగుడు ఆడుతున్నాయి. సుశీల గాని వచ్చిందా, ఈ ఊరంతా చూసిగాని కదలదు, వారం అయినా. ఈసారి వచ్చేటప్పుడు తప్పక పిల్చుకురావాలి — అని ఆలోచిస్తూంటే, ఆ పిల్చుకువచ్చేది, ఈసారి పిల్చుకువచ్చి వుంటే, నా సూట్ కేస్ పోయి, ఈ బాడీలు, స్కర్టులు నన్ను చూచి వెక్కిరించేవి కావుగదా, అని తోచి బుర్ర గోక్కున్నాను.

పేవ్ మెంట్లమీద అట్లా ఓ అరగంట నడిచి, హోటలుకి తిరిగివచ్చి లోపలికి పోతూంటే, బాయ్ ఎదురుగా వచ్చి, "మీకోసం ఎవరో వొచ్చారు సార్" అని అన్నాడు.

"ఎవరూ?"

"ఏమో, ఒక ఆడ ఆమె సార్. శివరాం గారు వుండేది ఈ హోటల్లోనేనా అని అడిగారు" అని చెప్పాడు.

నాకు ఆ సూట్ కేస్ అమ్మాయి కళ్ళల్లో మెదిలింది. "మళ్ళీ వస్తానందా?"

"ఏం చెప్పలేదు సార్. తిరిగి వెళ్ళిపోయింది."

నేనింకేం మాట్లాడక స్నానం చేదామని రూముకి పోయాను. వెధవది, ఆమె వచ్చేటప్పుడే నేను లేకపోవాలీ? మళ్లీ ఎప్పుడు వొస్తుందో ఏమో? అసలు ఈ సారివస్తుందో లేదో! పోనీ పాపం, మూడువందలున్నాయే ఇచ్చేద్దాం అని వస్తే హుజూరుగారు దర్శనం ఇవ్వకపోయిరి. ఆమె కాస్తా దర్జాగా ఖర్చు పెటుకుంటుంది? లేకపోతే ఇంకా చీరలూ అవీ కొనుక్కుంటుంది? అని నన్ను నేనే తిట్టుకుంటూ, స్నానానికి బయల్దేరాను. నిన్న ఈ స్నానమే చేసిన ఆర్భాటం జ్ఞాపకం వచ్చింది. కోపం పోయి, నవ్వుకుంటూ స్నానం పూర్తి చేశాను.

రూముకి తిరిగి వస్తూంటే, గడపలో అడ్డంగా ఎవరో నిల్చుని ఉన్నారు. వీపు నా ప్రక్కకు త్రిప్పి. ఆ అమ్మాయే. కొంచెం సేపు ఎక్కడైనా గడిపి, మళ్ళీ వచ్చి తన చీరలూ అదీ చూచుకొంటోంది గాబోలు. అని 'నమస్కారమండి' అని అన్నాను. ఆమె గిరుక్కున వెనక్కు తిరిగింది. అంతే. ఉన్నట్టుండి చెంపమీద ఫెళ్ళుని కొట్టినట్లయింది.

అక్కడ అడ్డంగా నిలుచుంది ఇంకెవరో కాదు—సుశీల!

"దాన్నేనా పిల్చేది?" అని ఉరిమింది, దోవ విడుస్తూ.

నేను గదిలోకొచ్చి, బాత్ రూం చెప్పులు విడిచి, "ఎప్పుడొచ్చావ్? టెలిగ్రాం అందిందా?" అని అడిగాను.

"ఏం, నేను రావడం ఇష్టంలేదా?"

"ఏమిటది అట్లా అడుగుతున్నావ్?"

"............"

"రైల్లో అలిసి పోయుంటావ్, స్నానం చెయ్యి."

"వొద్దులెండి, మీరు పోసుకొన్నారు చాలదూ—అది వీపు రుద్దుతూంటే. నేను పోసుకొంటే ఏం, లేకపోతే ఏం?"

(55- వ పేజీ చూడండి)



మరియు హైదరాబాదు.

# నా సూటుకేసు

(36 వ పేజీ తరువాయి)

"నా కవరూ నీవు ఉద్దిందీ? అది ఎవతే, పిచ్చీ?"

"పిచ్చిది కాబట్టే ఇట్లా అడుస్తున్నారు!" సుశీల గొంతు బొంగురుపోయింది.

అప్పుడుగాని నాకు అసలు సంగతి బోధ పడలేదు. ఆ చీర అవీ చూసి, నేను ఇంకెవరైనా... అయ్యో, ఇదొకటా? పెట్టె డబ్బు పోయింది కాకుండా?

"ఓహో, ఆమేనా? ఇంకా రాలేదు" అని దిగులుగా అన్నాను. ఎవరికో అన్నట్లు.

"ఆమె అనాలేం?—అది అని అనగూడదన్నమాట. నాకేం తక్కువ అయిందండీ, ఇంకోర్ని..." అని బావురుమంది సుశీల.

నాకేం చెప్పడానికి తోచలేదు. పెళ్ళయిందగ్గర్నుంచీ, ఇట్లాంటిగతి ఎప్పుడు పట్టలేదు. ఇదే క్రొత్త... హైద్రాబాదులో దిగగానే సూట్ కేస్ పోయింది—సూట్ కేసుతో ఉన్న మూడువందలు పోయినాయి—ఇంతకీ, లాయర్ని కలియలేదు, దావా విషయమై—ఇప్పుడు సుశీలే తన దగ్గరికి వచ్చి నేను ఇంకెవర్నో పిలుచుకుంటున్నానని అపోహ పడుతూంది!

కొంచెం తేరుకొని, మళ్ళీ ఏం విఘ్నాలు రాకుండా చేయి దేవుడా, అని వినాయకుణ్ణి, 'శుక్లాంబరధరం...' అని ప్రార్థించుతూ, సుశీల భుజాలు పట్టుకొని, "సుశీలా ఏమిటిదీ?" అని అడిగాను.

"ఈ భాగోతం అంతా ఏమిటండీ, మరి?" అని అడిగింది. ఏడుపుగొంతుకతో.

నా స్థితి మళ్ళీ మొదటికొచ్చింది. ఏమని చెప్పడం?

"అదిగో-ఆమె వే-రైలో...రాలే-పెట్టెలు మారాయి. ఈ వేళ తెల్లవారి వచ్చిందట కూడాను" అని తడబడుతూ అన్నాను.

"ఆహా, వచ్చిందీ మీకోసం! ఇంకేం?"

"అది గాదే..."

"ఏమిటండీ, అదిగాదు. నన్నింకా నుయ్యిలోకి తోయకండి" అని భోరున ఏడ్చేసింది. వొళ్ళంతా వేడిగా వుంది. ప్రసంగం మారుస్తే అయినా కొంచెం శాంతిస్తుందేమో అని "వొళ్లు ఇంత వేడిగా వుందేం?" అని అడిగాను.

"నా వొళ్ళు ఎట్లా ఏడుస్తే మీకేం? ఆమె చక్కగా వుంది చాలదూ...?" అంది ఏడుస్తూనే.

"ఒసే, నేను చెప్తున్నా, నన్ను నమ్మూ."

"ఏమిటండీ నమ్మడం, కళ్ళతో చూస్తుంటే..." అని దండెంమీద వున్న



# నటి శ్రీమతి పూర్ణిమకు సన్మానం

సుప్రసిద్ధ నటి శ్రీమతి పూర్ణిమకు ఆంధ్ర ప్రదేశ్ రాజధాని హైదరాబాదులో మొన్న మార్చి 30-వ తేదీన గొప్ప సన్మానం జరిగింది. ఇది ప్రేక్షకుల, నటీనటుల, నాటక రచయితల తరఫున జరిగిన సన్మానం. సభకు దాదాపు నాలుగైదు వేలమంది హాజరయినారు. గవర్నర్ శ్రీ సాచార్, వారి సతి శ్రీమతి లలితా సాచార్ కూడా వచ్చారు. ముఖ్య అతిథులుగా వుండవలసిన శ్రీ గోపాల రెడ్డి, శ్రీ కళా వెంకటరావు గారలు కారణాంతరాలవల్ల హాజరు కాలేకపోయినా, తమ శుభాకాంక్షలు అందజేశారు. శ్రీ పిని శెట్టి మాధవరావు నాయుడు శ్రీమతి పూర్ణిమను గవర్నరు గారికి పరిచయం చేసి సన్మాన పత్రం చదివారు. ఆమెకు 'సంగీత సరస్వతీ నటకౌశలంసిని' అనే బిరుదును గవర్నరు చేత బహూకరింప జేశారు. శ్రీమతి లలితా సాచార్ సువర్ణ కంకణం బహూకరించింది.

ఈ సందర్భములోనే ఏలూరు పూర్ణిమా నాట్యమండలివారు 'విప్రనారాయణ' నాటకము ప్రదర్శించారు. శ్రీమతి పూర్ణిమ దేవదేవిగానూ, వంగర వెంకటసుబ్బయ్య శ్రీనివాసుడుగానూ, తురగా పుండరీకాక్షుడు విప్రనారాయణగానూ చక్కగా నటించారు. శ్రీ మాధవరావు నాయుడు గవర్నర్ చెంతనే కూర్చుని నాటకంలోని సంభాషణలను ఇంగ్లీషులోకి తర్జుమాచేసి వారికి చెప్పారు. శ్రీ సాచార్ నాటక ప్రదర్శనల ప్రాముఖ్యాన్ని గురించి ముచ్చటించారు. ★

# ★ నా సూటుకేసు ★

చీరలనూ, జాకెట్లను ఓసారి చూసి, మళ్ళీ వెక్కి వెక్కి ఏడుస్తూంది. నాకేం పాలు పోలేదు. ఎట్లా సముదాయించాలో తెలీలేదు. ఏమైనా ఇట్లాగే మాటమారుస్తే ఫలితం దక్కుతుందేమో అని, "పెళ్ళిగ్రాం చూడంగానే, రాత్రి బండికే బయల్దేరి వచ్చావా?" అని అడిగాను.

"ఆఁ! చూచి సంతోషిద్దామని గంతు వేసుకుంటూ వచ్చాను. ఈ లక్షణానికి వందలు కావాలట, నా బొందలు..."

ఇంక మన వల్ల కాదురా భాయీ అని, "సరే, నీ యిష్టం ఎంతసేపు ఏడుస్తావో తీరిగ్గా ఏడు", అని నేను పోయి తడి తువ్వాలు విప్పి, కుర్చీమీదున్న క్రొత్తపంచె కట్టుకొని మంచంమీద కూలబడ్డాను. విప్పివేసిన తడి తువ్వాలు క్రిందబడి నన్ను వెక్కిరిస్తున్నట్లయింది. వెంటనే దృష్టి మరల్చుకొని, సుశీలను చూస్తూ కూర్చున్నాను.

కొంచెం సేపటికి సుశీలే సమాధాన పర్చుకొని, "పీడరుగారింటికైనా వెళ్లారూ?" అని అడిగింది.

"దస్తావేజులు, డబ్బూ లేకుండానే ఎట్లా వెళ్ళడం"

"దానివల్లో పడి వుండకపోతే ఈ రభసే వుండదు కదా? బండి ప్లాట్‌ఫారం దాటగానే అది మీకు ఉచ్చులు పన్ని వుంటుంది. లేదూ, మీరే దాంతో సరసాలాడి, లాక్కొచ్చి ఉంటారు."

"ఇదిగో మళ్ళీ అంతా కలియబెట్టున్నావ్. ఆమె ఎవత్తో నాకు నిజంగా తెలీదు, సుశీ."

"ఆహాఁ! మీలాంటివాళ్ళే ఎవరో రామాయణం అంతా చెప్తే విని, సీత రాముడికేం కావాలని అడిగారుట."

"నువ్వు ఎప్పుడూ ఇంతేనే. ఒక్కసారి చెప్తే వినవు. ఎప్పుడూ మొండే," కొంచం కోపంతోనే అని,

"రాసిన డబ్బు తీసుకొచ్చావా?" అని అడిగాను.

"ఆఁ. లాయరు కిచ్చివచ్చా."

"లాయరుకా! ఎప్పుడు వచ్చావు?— ఎప్పుడు లాయరు దగరకు వెళ్లావు"

"మరేం చెయ్యమన్నారు, మొగుడు కాస్తా..." నవ్వు వచ్చేసింది సుశీలకు, కాని నన్నే గుచ్చి గుచ్చి చూస్తూ పెదిమలతో ఆపుకొంటుంది. నేనుమాత్రం పైకి నవ్వేశాను.

"అసలు నువ్వెప్పుడు వచ్చావ్?"

"నాకు నిన్న మధ్యాహ్నమే మీ టెలిగ్రాం చేరింది. దానిమీదట మూడు వందలు పంపిద్దామనుకొన్నాను. కాని దాన్నికూడ ఎక్కడ పారేసుకుంటారో అని రాత్రి బండికి బయల్దేరి, తెల్లవారి వచ్చి చేరాను. ఊరుక్రొత్త. మీరెక్కడ దిగిందీ తెలియదు. దోవ తెలియదు. సరే, లాయరు సికింద్రాబాదులో గదా వుంటేది అని అక్కడికెళ్ళాను. మీకంటే అక్కడుంటే ఆ గుమాస్తాయే మేలు. తక్కువ గుర్తు తెచ్చుకొని, డైరీ చూసి, ఇంకో వాయిదా అడగొచ్చని చెప్పాడు. మొగుడు పరారీ గనుక, ఆమూడు వందలు వాడికిచ్చి ఇంకో వాయిదా వేయించమని చెప్పి వచ్చాను. అతడే ఇచ్చాడు, ఈ హోటల్ అడ్రసు—పోయిన సారికూడ ఇక్కడే దిగారని. పని అయింది గదా అని రూం నెంబరు అడిగి, వచ్చేసరికి కళ్ళు జిగేల్ మన్నాయి. దండెం మీద ఎర్ర సిల్కు చీర అన్నీ వెక్కిరిస్తున్నాయి. మరి ఏమిటనుకోమన్నారు చెప్పండి?" అని గడగడ చెప్పేసింది.

"అనుకోవలసిన దంతా అనుకొని, ఇంతసేపు చేసిన రగడ చాలదూ?"

"ఈ చీరలూ, తలనూనె దానివేనాండీ?

"ఏం?"

"కొనిచ్చారేమో అని."

"ఆమెవే"

"ఎలా నోరు వచ్చిందండీ, ఆమెవే అని చెప్పడానికి."

నాకేం అర్థంగాక, ఆకాశంలో క్రొత్తగా వచ్చిన రష్యన్ బాల చంద్రుణ్ణి చూస్తున్నట్లు చూచాను.

ఇంతలో హోటల్ బాయ్ వచ్చి, "సార్ మీకోసం ఇందాక వచ్చినావిడ వచ్చారు సార్" అని చెప్పాడు.

"ఆఁ, వచ్చిందీ?" సుశీల మళ్ళా అంతా రగులుకొన్నట్లు అడిగింది.

"అబ్బ, సుశీ! కొంచం సేపు గమ్మనుండవే. అది ఎవరో ఇంకా తెలీదు" అని వాడికేసి తిరిగి, "రమ్మని చెప్పు" అని అన్నాను.

ఆకుచెప్పులు వేసుకొని వచ్చింది. కాలేజి స్టూడెంటులాగ అచ్చంగా ఆమే. వస్తూనే దండెంమీద ఉన్న చీరనుచూసి చిరునవ్వు నవ్వింది. సుశీల కుర్చీలోంచి లేచి, మంచం మీదకుపోయి కూర్చుంది.

"అల్లాగకూర్చోండి" అన్నా మర్యాదగా.

"ఎక్స్యూజ్ మీ, నిన్న రైలుదిగిపోతూ, మీ పెట్టెను పొరపాటున తీసుకెళ్లాను."

"నాసంగతీ అంతేలెండి. ఇక్కడికివచ్చి చూచుకొంటేగాని పెట్టె మారిపోయిందని తెలీలేదు."

"మీ పెట్టె తాళాలుకూడా తీశాను—మీ అడ్రసు ఏమైనా దొరుకుతుందేమోనని."

"నేనూ తీశానులెండి" అని దండెంవైపు చూచాను.

ఆమె కనిపిస్తోందన్నట్టు తలూపి, "దాంట్లో దస్తావేజులు, మూడువందల రూపాయలువున్నాయి. అమీదట, పాపం, మీరే అవస్థపడుతున్నారోఅని, వాయిదాకి రమ్మనమని లాయరురాసిన కార్డుతీసుకొని సికింద్రాబాదు వెళ్లాను—మా స్నేహితురాలి చీర కట్టుకొని," అని నవ్వుతూఅంది, మాట కలిపి.

"నేనూ అంతేలెండి. రెడీమేడ్ గుడ్డలు కొనుక్కొని గడుపుతున్నా. కానయితే ఇంకా లాయరుఇంటికి వెళ్ళలేదు."

"అదే, మీరింకా రాలేదని, అయితే ఎప్పుడువచ్చినా ఇక్కడే దిగుతూంటారని చెప్పారు. అపైన ప్రొద్దున్న ఓసారి వచ్చాను. మీరులేరు."

"అవును, బాయ్ చెప్పాడులెండి."

ఆమె నాసూట్‌కేస్ కొంచెం నాముందర జరిపించి, హ్యాండ్ బాగ్ లోనుంచి 800 రు||లు తీసిఇచ్చింది."

"థాంక్స్. మీపెట్టెతీశాను. క్షమించాలి. మీసబ్బు, తలనూనె అన్నివాడాను. కాని సర్దుదామన్నా చేతకాలేదు" అని అన్నాను.

ఆమెనవ్వుతూ, "పరవాలేదులెండి. అంతాఉంటేచాలు" అంది చిలిపిగా.

సుశీల ఇంతసేపట్నుంచీ అంతా వింటూంది కాబోలు. ఇప్పుడు అందుకొని, "ఇదిగో, చెల్లీ, భోంచేసి పోదువుగాని వుండు" అంది.

"వీల్లేదండి. వేరేపనివుంది."

"ఊహూ, వీల్లేదు, భోంచేసేపోవాలి" అని వెళ్ళిపోతున్న ఆమెను చెయ్యిపట్టుకొని కుర్చీలో కూర్చోబెట్టి, నావంక చూస్తూ, క్రిందపడిన ఆతడితువ్వాలూ, వేరొకటి తీసుకొని స్నానానికి వెళ్లిపోయింది.

నేనుమట్టుకు ఇప్పుడు ఇంతధైర్యంగా మమ్మల్నిద్దరినీ ఒంటరిగా వదిలేసి ఎట్లా పోయిందా అని ఆలోచిస్తున్నాను. ★

RATNAM'S 'N' OIL

సేవించిన పూర్తి సంతోష సౌఖ్యము లనుభవించగలరు. 1 సీసా రూ. 11-4-0.

ఎడ్వాన్సుతో జాబు వ్రాయండి.

డాక్టర్. రత్నం సన్స్,

మలకపేట బిల్డింగ్స్, హైద్రాబాదు.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at
The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad